ప్రజాశక్తి

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | 5 | కర్నూలు




ఒరిగేదేమిటి..?

నామ మాత్రంగా క్లస్టర్ సమావేశాలు

విద్యార్థుల బోధనకు ఆటంకం

విసుగెత్తిపోతున్న ఉపాధ్యాయులు

ప్రతి నెలా మూడవ శనివారం జరుగుతున్న క్లస్టర్ స్థాయి సమావేశాల ద్వారా ఒరిగిదేమీ లేదని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రోజులో మధ్యాహ్నం పూటంతా పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఇక్కడ కూర్చోబెడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన పేరుతో ప్రత్యేకంగా శిక్షణ తరగతులను ఇవ్వాల్సింది పోయి క్లస్టర్ సమావేశాలతో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఏమిటని విద్యాశాఖ అధికారుల తీరుపై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.



సమావేశంలో పాల్గొన్న క్లస్టర్ పాఠశాలల ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో దాదాపుగా 137 క్లస్టర్ పాఠశాలలు ఉన్నాయి. క్లస్టర్ పాఠశాల పరిధిలో ఉన్న పాఠశాలలకు మూడవ శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి విద్యార్థులకు సెలవు ఇస్తారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులు మాత్రం మధ్యాహ్నం నుండి ఆయా మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన క్లస్టర్ పాఠశాలకు చేరుకొని సమావేశంలో పాల్గొనాలి. క్లస్టర్ పాఠశాల పరిధిలో ఉన్న ఉపాధ్యాయులంతా అక్కడ సమావేశమై చర్చిస్తారు. అసలు ఈ సమావేశంలో ప్రధానంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనలతో పాటు డిజిటల్ విద్యా బోధన వంటి వాటిపై చర్చించాలనేది ప్రధాన అజెండా. క్లస్టర్ సమావేశాలు జరిగినప్పుడల్లా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటిగంటకల్లా అక్కడికి చేరుకోవాల్సి ఉంటుంది. ఒంటి గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ సమావేశం జరుగుతుంది. క్లస్టర్ సమావేశాన్ని జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష అభియాన్ లతోపాటు మండల విద్యాశాఖ అధికారులు సమీక్షిస్తారు.

నాలుగు గంటల పాటు వృథా

పాఠశాలలో విద్యార్థులకు బోధన లేకుండా నాలుగు గంటల పాటు క్లస్టర్ మీటింగ్ పేరుతో ఉపాధ్యాయుల సమయాన్ని విద్యాశాఖ అధికారులు వృథా చేస్తున్నారు. ఇప్పటికే గతంలో ఉపాధ్యాయులు యోగాంధ్ర కార్యక్రమం పేరుతో నెలరోజుల పాటు భోజనం కూడా చేయలేదు. ప్రతినెల మూడో శనివారం జరుగుతున్న సమావేశం ద్వారా ఏమైనా నిర్దిష్టమైన లక్ష్యాలను చేరుకుంటున్నారంటే అలాంటివి ఏమీ లేదు. క్లస్టర్ మీటింగ్‌లో ఉపాధ్యాయులు తూతూ మంత్రంగా మాట్లాడుకుంటూ సమావేశాలను ముగిస్తున్నారు. క్లస్టర్ సమావేశాల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, వీటిని ఎత్తివేయాలని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నాయి.

ఇచ్చిన హామీని అమలు చేయాలి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

- విద్యుత్ కార్యాలయం వరకు కార్మికులు నిరసన ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయుడు యువ గళం పాదయాత్ర సందర్భంగా విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి.అంజిబాబు, కె.భీమేష్, గౌరవాధ్యక్షులు పి.నాగరాజు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం కర్నూలు నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయం నుండి విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు ర్యాలీగా జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం వరకు వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరినీ విద్యుత్తు సంస్థలో విలీనం చేసి నేరుగా యాజమాన్యమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్‌సి అరియస్‌తో సహా బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.46 వేలు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విడిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో వచ్చే నెల 5న ఎస్‌విడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం తిరుపతిలో నిరాహార దీక్షలు చేపడతామని, అవసరమైతే విద్యుత్ సౌధా (విజయవాడ) కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సర్కిల్ కార్యాలయం ముందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(టెక్నికల్) విజయభాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వినతిని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు కర్నూలు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, జిల్లా స్టోర్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్, చలపతి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ బాబు, ఎస్.కర్రన్న, మీటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు యూసుఫ్ బాషా, ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2) కార్యదర్శి కె.నాగన్న, ఎమ్మిగనూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

- డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి.శాంతి కళ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మొక్కలు నాటి వాటిని పెద్దగా చేయడంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని డిఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతి కళ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని 'స్వచ్ఛత దివస్'గా పరిగణిస్తూ ఈ నెల అంశం 'ప్రకృతి పచ్చదనం-హరితాంధ్రప్రదేశ్'పై ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వేల్నేస్ సెంటర్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే విషయాలపై ప్రజలకు ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్, సంచార చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ రఘు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ మహేశ్వరప్రసాద్, డీపీయంఒ డాక్టర్ ఉమ, ఎస్‌ఒ హేమసుందరం, పరిపాలన అధికారి అరుణ, డెమో శ్రీనివాసుల శెట్టి, డీపీహెచ్‌ఎన్‌ఒ శారదా మణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కలిసి మొక్కలు నాట్టారు. ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల, నర్సింగ్ సూపరిండెండెంట్, సావిత్రిబాయి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి.శాంతి కళ

వాహనమిత్ర అందరికీ అందేనా..?

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆటో, మోటర్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ మరియు యజమానులకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం ఇచ్చేందుకు వాహన మిత్ర పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో ఆ పథకం కింద సాయం పొందేందుకు అనేక నిబంధనలు పెట్టింది. ఆటో, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ వాహన యజమా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తి ఒకే కుటుంబానికి చెందిన వారే ఉండాలని పేర్కొంది. దరఖాస్తుదారు లేదా వారి కుటుంబ సభ్యునికి లైట్ మోటార్ వెహికల్ యొక్క డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపింది. వాహనం మన రాష్ట్రంలో మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలని నిబంధన పెట్టింది. మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ విషయంలో వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, మోటార్ వాహన టాక్స్ కలిగి ఉండాలని తెలిపింది. ఆటో రిక్షా విషయంలో నెల రోజుల లోపు ఫిట్‌నెస్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్యాసింజర్ ఆటోలకు మాత్రమే ఈ పథకానికి అర్హులు కానున్నారు. గూడ్స్ ఆటో యజమానులు అర్హులు కాదని ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో పేర్కొంది. వాహనం దరఖాస్తుదారుని ఆధీనంలో మాత్రమే ఉండాలని, ప్రతి దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపింది. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు చేసుకునే అవకాశం మాత్రమే ఉంటుందని నిబంధన పెట్టింది. దీంతో ఒకే కుటుంబంలో ఇద్దరు ఆటో డ్రైవర్లు, యజమానులు ఉన్నా వారిలో ఒకరికే సాయం అందనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర వృత్తిపరమైన లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులని తెలిపింది. కుటుంబంలో ఎవరు ప్రభుత్వ ఉద్యోగి అయినా, ఆదాయ పన్ను పరిధిలో ఉన్నా ఈ పథకం కింద సాయాన్ని పొందేందుకు అవకాశం లేదు. నెలకి 300 యూనిట్ల లోపు కరెంటు వినియోగించే వారు ఈ పథకానికి అనర్హులని ప్రభుత్వం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలలో మూడు ఎకరాలు ఆరుతడి, పది ఎకరాలు పొడి భూమి ఉన్నా మున్సిపల్ ఏరియాలలో 1000 స్క్వేర్ మీటర్ల స్థలం ఉండే అభ్యర్థులు ఈ పథకానికి అనర్హులని తెలిపింది. గతంలో వైసిపి ప్రభుత్వం అందించిన వైఎస్ఆర్ వాహన మిత్ర కింద నాలుగో విడతలో కర్నూలు 11,497 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లు, నంద్యాల జిల్లాలో 8,225 మంది లబ్ధిదారులు లబ్ధిపొందారు. వారిలో అర్హులను గుర్తించి సచివాయాల్లో ఆన్‌లైన్ చేయనున్నారు. బుధవారం నుంచి ఈ నెల 19 వరకూ గ్రామ, వార్డు సచివాయాల్లో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం పెట్టిన నిబంధనల వల్ల వాహన మిత్ర లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. పలు ఆటో కార్మికుల సంఘాలు ఆ నిబంధనలను వ్యతిరేకిస్తున్నాయి.

విద్యార్థులపై లేసిన లాఠీ : ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రయివేటీకరణ చేయరాదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో మెడికల్ కళాశాల' ఉద్రిక్తతకు దారితీసింది. మండలంలోని ఆరేకల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ నాయకులు రవి, సాయి ఆధ్వర్యంలో గురువారం 200 మంది విద్యార్థులతో 'చలో మెడికల్ కళాశాల' చేపట్టారు. మెడికల్ కళాశాల లోపలికి వెళ్లకుండా విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి కార్యకర్తలను లోపలికి పంపారని, తమనెందుకు పంపడం లేదని విద్యార్థి నాయకులు ప్రశ్నించారు. పోలీసులకు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులకు, విద్యార్థులకు మధ్య మాటామాటా పెరిగింది. ఎలాంటి హెచ్చరికలూ లేకుండానే పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జీ చేశారు. అరెస్టు చేయడానికి ప్రయత్నించగా తోపులాట చోటు చేసుకుంది. ఆదోని తాలూకా సిఐ నల్లప్ప, తాలూకా ఎస్ఐ రామాంజనేయులు, ఇస్వి ఎస్ఐ డాక్టర్ నాయక్‌లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులును కాళ్లతో తన్ని పిడిగుద్దులు గుద్ది రోడ్డుపై పోలీసు స్టేషన్‌కు ఈడ్చుకెళ్లారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి దొమ్మలపై పిడిగుద్దులు గుద్దారు. అక్కడి నుంచి బలవంతంగా ఆదోని తాలూకా పోలీసు స్టేషన్‌కు తరలించారు. గాయాలతో ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులకు కనీసం ప్రాథమిక వైద్యం కూడా చేయించకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే ఉంచారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు స్టేషన్‌కు చేరుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కడుపు నొప్పితో బాధపడుతున్నారని, ఆస్పత్రికి తీసుకెళ్తామని అడిగిన సిపిఎం నాయకులపైనా ఎస్ఐ రామాంజనేయులు దుర్భాషలాడారు.

విద్యుత్ ఉద్యోగుల దీక్షలు : విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు 25 నుంచి దశల వారి ఆందోళన కార్యక్రమాల సమ్మె నోటీసును ఇచ్చారు. అందులో భాగంగా నిరసన కార్యక్రమాలను చేపట్టారు.



భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని మిగిలిన 206 చెరువులు నీటితో నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రముఖ నీటి వనరుల ప్రాజెక్టులైన వేదవతి క్రిష్ణగిరి, గుండ్రేవుల, గాజులదిన్నె, పందికోన, మొలగవల్లి, హెచ్ఎన్ఎస్ఎస్, టిబి, ఎల్ఎల్‌సి తదితర వాటి వివరాలు, నీటి లభ్యత, ఆయకట్టు, మిగిలిన సర్వే పనులు, చెల్లించాల్సిన మొత్తాలపై వివరంగా ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో భూగర్భ జలాలను పెంచడానికి అన్ని చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి, ఎస్ఈఆర్‌డబ్ల్యుఎస్ మనోహర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య, ఎస్‌డి సిలు వెంకటేశ్వర్లు, అనూరాధ, ఇంజనీర్లు ప్రసాద్, గుణకర్ రెడ్డి, రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి



గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

'గుంటూరు బహిరంగ సభ'ను విజయవంతం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి -కోడుమూరు

ఈనెల 25న గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నవీన్ పాటి కోరారు. శనివారం కోడుమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రణభేరి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యారంగ సమస్యలు, ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రణభేరిలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. గుంటూరు రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.మధుశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మారెప్ప, జిల్లా నాయకులు మద్దిలేటి, కృష్ణవేణి, విజయలక్ష్మి, ఉమాదేవి, షఫీ, మల్లికార్జున రెడ్డి, ప్రసాద్, గోవిందు, ఉస్మాన్, తిమ్మప్ప పాల్గొన్నారు.

మెడికవర్‌లో హౌస్ కీపింగ్ వారోత్సవాలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలను నిర్వహించారు. శనివారం మెడికవర్ ఆస్పత్రి యాజమాన్యం తమ చిరకాల హౌస్ కీపింగ్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఆస్పత్రిలో పరిశుభ్రత, పారిశుధ్యాన్ని నిరంతరం కాపాడుతూ, రోగులకు, సిబ్బందికి సురక్షితమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వారి సేవలను అభినందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన హౌస్ కీపింగ్ సభ్యులను పేరుపేరునా అభినందించి, వారి అంకితభావాన్ని కొనియాడారు. అనంతరం ఆస్పత్రి క్లస్టర్ హెడ్ డాక్టర్ వై.మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ విశ్వ కుమార్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ హౌస్ కీపింగ్ సిబ్బందికి ఆస్పత్రి యాజమాన్యం తరపున బహుమతులు అందజేశారు. ఆపరేషన్ మేనేజర్ హెడ్ ఇమ్రాన్, రీజినల్ మేనేజర్ హెడ్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ప్రతి ఉద్యోగికి మెమొంటో, వారి కృషికి గుర్తింపుగా ప్రత్యేక కానుకలను అందజేశారు.



సిబ్బందిని సన్మానిస్తున్న యాజమాన్యం

6 వేల మొక్కలతో 'గ్రీన్ సిటీ'కి పునాది : కమిషనర్ విశ్వనాథ్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఒకే రోజు 6 వేల మొక్కలతో బలమైన పునాది వేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నాటిన మొక్కలను కాపాడడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని చెప్పారు. 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా శనివారం హరితాంధ్ర అంశంపై పెద్దపాడు రహదారిలో కమిషనర్, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అలాగే 'స్వచ్ఛత హి సేవా'లో భాగంగా డివైడర్లపై మొక్కలు నాటారు. కమిషనర్ నగరపాలక కార్యాలయంలో, సంకల్ బాగ్ వద్ద మొక్కల పంపిణీ ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ ఎడి విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇన్‌చార్జీ ఎస్ఇ శేషసాయి, ఎంఇ మనోహర్ రెడ్డి, డిఇఇ గిరిరాజ్, కృష్ణలత, ఎఇ జనార్ధన్ పాల్గొన్నారు. **కర్నూలు (హాస్పిటల్)** మెడికల్ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. మెడికల్ కాలేజీలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు నాటి, విద్యార్థులందరిచే ర్యాలీ చేయించి అనంతరం విద్యార్థులు సిబ్బందిచే 'గ్రీన్ ఎపిపై ప్రతిజ్ఞ' చేయించారు. వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ సింధియా, శుభప్రద, ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసోసియేట్లు డాక్టర్ రజనీ కాంత్, డాక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ, డాక్టర్ నాగార్జున, లెక్చరర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు. **వెల్దుర్తి**లో ఎంపిడిఒ సుహాసినమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డిఒ సందీప్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జడ్‌పిహెచ్ స్కూల్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, జడ్‌పిటిసి సుంకన్న, సర్పంచి శైలజ, టిడిపి మండల కన్వీనర్ బలరాం గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మినాథ్, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసూన, విద్యార్థులు పాల్గొన్నారు. **కోడుమూరు** సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణంలో రకాల పండ్ల మొక్కలు నాటారు. **కర్నూలు (క్రైమ్)**లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు పరిసరాలను, పలు ప్రాంతాలను శుభ్రం చేశారు. **కర్నూలు కలెక్టరేట్:** పరిసరాల పరిశుభ్రతలో విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని వైస్ ఛాన్సిలర్ వి.వెంకట బసవరావు తెలిపారు. రాయలసీమ వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా నిర్వహించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్‌టికె.నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు, ప్రిన్సిపల్ సివి.కృష్ణారెడ్డి, వర్సిటీ రీసెర్చ్ స్టడీస్ డైరెక్టర్ సి.విశ్వనాథరెడ్డి, డీన్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ ఆర్.భరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు పాల్గొన్నారు. అలాగే ఓర్వకల్లులో ఇంటింటి సర్వే నిర్వహించి స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే నగర శివారులోని ట్రిపుల్ ఐటి డిఎం విద్యార్థులు ఓర్వకల్, కేతవరం, కన్నమడకల, రుద్రవరం, నూతన పల్లె గ్రామాలను దత్తత తీసుకున్నారు. ఎంఇఒ ఓంకార్ యాదవ్, అసోసియేట్ డీన్ డాక్టర్ నరేష్ బాబు, యుబిఎ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మణి శంకర్ పాండే, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కమిషనర్, డిప్యూటీ మేయర్

13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి

- సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, నరసింహులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

శాసనసభలో పాస్ చేసిన 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడారు. రాష్ట్రంలోని కార్మికులందరూ కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది 8 గంటల పని విధానాన్ని 13 గంటలకు పెంచడానికా, మహిళా కార్మికులందరూ రాత్రి డ్యూటీ కావాలనే కూటమికి ఓటేశారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బిజెపి మెప్పు కోసం రాష్ట్రంలో కార్మికులను, ఉద్యోగులను యజమానులకు బలి ఇస్తున్నారని విమర్శించారు. కార్మికులు, మహిళలు, ఉద్యోగులు 13 గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.

'విద్యార్థులపై లాఠీచార్జీ దుర్మార్గం'

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మెడికల్ కళాశాలను ప్రయివేట్‌కు అప్పగించొద్దని చేపట్టిన నిరసనలో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేశారని, ఇది దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. శనివారం నగరంలోని సుందరయ్య సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆదోని మెడికల్ కళాశాలను పూర్తిచేసి విద్యార్థులకి వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. నగర సహాయ కార్యదర్శి పృథ్వీ, నగర కమిటీ సభ్యులు హర్ష చరణ్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ కేసులో కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - కోడుమూరు

కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన బైక్‌లు విక్రయించిన కేసులో కానిస్టేబుల్ జగదీష్ సస్పెన్షన్ కు గురయ్యారు. పలు కేసుల్లో సీజ్ చేసిన బైక్‌లను విక్రయించిన కానిస్టేబుల్ జగదీష్ గతంలో ఆదోనిలో డ్యూటీ చేసే సమయంలో ఇతనిపై పలు ఆరోపణలు ఉన్నాయి. కొందరు మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని వారే సీజ్ చేసిన బైక్ యజమానులుగా అధికారులను నమ్మించి వాటిని విక్రయించేవారు. గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న తతంగాన్ని బైక్ యజమానులు ఒరిజినల్ ఆర్‌సిలతో రావడంతో కానిస్టేబుల్ బాగోతం బయటపడింది. గోప్యంగా విచారణ చేపట్టిన అధికారులు కోడుమూరుకు చెందిన వ్యక్తుల నుంచి 5 బైక్‌లను రికవరీ చేశారు. గతంలో కోడుమూరు పోలీసు స్టేషన్లో పని చేసిన హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ వలి సీజ్ చేసిన స్కూటీని విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఆకట్టుకున్న ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని హాయ్ డ్యాన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్లో శనివారం నిర్వహించిన ఫ్యాషన్ డ్రెస్ ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులు పలు రకాల వస్త్రాలను ధరించి అందరినీ అలరించారు. స్కూల్ ఛైర్మన్ పి.ప్రదీప్ కుమార్, డైరెక్టర్ కె.పావని మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థులు వస్త్రాలను ధరించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక పెరుగుతుందన్నారు.

ఘనంగా జీవరత్నం పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఎస్‌టిబిసి, కోల్స్ కళాశాలలు, ఈసీఎం ఉన్నత పాఠశాల స్థాపించిన ఎస్.జీవరత్నం జాన్ పుట్టినరోజు వేడుకలు ఎస్‌టిబిసి కళాశాల కమ్యూనిటీ హాలులో నిఖిలేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మద్దిలేటి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిబిసి కళాశాల ప్రిన్సిపల్ సునీత అధ్యక్షత వహించారు. మాజీ ప్రిన్సిపల్ డిఆర్.రజినిపాల్, ప్రిన్సిపల్ పి.మనోరమ, ఆర్‌ఆర్‌డి సజీవరావు, టి.మద్దిలేటి ఆయన ప్రజలకు చేసిన సేవల గురించి వివరించారు. ఆయన సతీమణి డాక్టర్ కెల్లి జీవనరత్నం సంఘ సేవ చేస్తూ ఎంతోమంది మహిళలకు సంతాన ప్రాప్తిని కలిగించారని తెలిపారు. కొంతమంది పేద మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు. సిసి చర్చి సంఘ కాపరి అనిల్ కుమార్ సామ్యేల్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎం.వరప్రసాద్, ఎం.జయరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు క్రిస్టఫర్, జి.ప్రసాద్, హెచ్.చంద్రన్న పాల్గొన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సాహిత్యాన్ని ప్రజల వద్దకే తెచ్చిన గురజాడ

- సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు రఘుబాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సాహిత్యాన్ని ప్రజల వద్దకే తెచ్చిన మహనీయుడు గురజాడ వెంకట అప్పారావు అని సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు జంధ్యాల రఘుబాబు తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఇందిరా శాంతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రఘుబాబు పాల్గొని మాట్లాడారు. పూర్ణమ్మ, కన్యక, కన్యాశుల్కమ్ వంటి రచనల ద్వారా స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షించారన్నారు. గురజాడ రచనల్లోని పాత్రలు నేటికీ సజీవంగా నిలుస్తాయన్నారు. గురజాడ వంటి మహాకవులను స్మరించుకోవడం, నివాళులర్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టర్ వి.వింధ్య వాసినీ దేవి, అధ్యాపకులు ఫర్కున్నిసా బేగం, డాక్టర్ సోమశేఖర్, జి.శ్రీనివాస్, హేమలత పాల్గొన్నారు.

మొక్కల పెంపకం : కళాశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ మొక్కల పెంపకాన్ని నిర్వహించారు. విద్యార్థులు కళాశాలను శుభ్రం చేశారు.

ఆహార కల్తీపై జరిమానా

- ఆరు కేసుల్లో రూ.1.05 లక్షలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఆహార కల్తీకి సంబంధించి ఫుడ్ సేఫ్టీ అధికారులు నమోదు చేసిన ఆరు కేసులకు సంబంధించి రూ.1.05 లక్షలు జరిమానా విధించారని కర్నూలు ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ తెలిపారు. జిల్లాలో ఎమ్మిగనూరులోని శ్రీదుర్గా ఫ్యాన్స్ అండ్ జనరల్ స్టోర్స్ కు రూ.10 వేలు, ఆదోనిలోని జైజవాన్ జైకిసాన్ మెగామార్ట్ కు రూ.20 వేలు, బల్లాపూర్ హోమ్ ఫుడ్స్‌కు రూ.5 వేలు, కల్లూరు మండలం, అంబికా ట్రేడర్స్‌కు రూ.30 వేలు, కర్నూలు పట్టణంలోని ఎస్ఎస్‌వి హోమ్ మేడ్ ఫుడ్స్ రూ.20 వేలు, వెల్‌కమ్ మార్ట్ డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కు రూ.20 వేలు మొత్తం రూ.1.05 లక్షలు జరిమానాగా జాయింట్ కలెక్టర్ కోర్టు విధించిందని ఆయన తెలిపారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న ఎంఇఒ శోభారాణి

విద్యార్థులను విజ్ఞాన రంగంలోనూ తీర్చిదిద్దాలి

- ఎంఇఒ శోభారాణి

ప్రజాశక్తి - కౌతాళం

విద్యార్థులను విద్యతోపాటు విజ్ఞాన రంగంలోనూ తీర్చిదిద్దాలని ఎంఇఒ శోభా రాణి తెలిపారు. శనివారం ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటర్, డిజిటల్ తరగతులను ఎంఇఒ శోభారాణి, కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ శోభా రాణి మాట్లాడారు. ప్రభుత్వ స్కూల్ యాజమాన్యం టెక్నాలజీ పరంగా శ్రద్ధ తీసుకోవడం శుభపరిణామమని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలైన కౌతాళం, కోసిగి మండలాల్లో నిరక్షరాస్యత బాగా ఎక్కువ ఉందని, అక్షరాస్యత పెరగాలంటే ఉపాధ్యాయుల క్రమశిక్షణ, నైతిక విలువలు గల విద్యా బోధన చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనైనా, ప్రయివేట్ రంగంలోనైనా ఉపాధ్యాయులు కీలకమని, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా తగిన పద్ధతిలో సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, సెక్రటరి సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు రాజు, భీమేష్, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, ముంతాజ్, శిరీష, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ ఖాజా పీర్ పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన అవసరం

- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం



ఈనెల 22 నుంచి అమలులోకి రానున్న జిఎస్‌టిపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు సూచించారు. శనివారం స్థానిక శ్రీమఠం ఆవరణలోని శ్రీగురురాజాంగణ భవనంలో జిఎస్‌టిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి గురించి వివరించారు. శ్రీమఠానికి వర్తించే సవరించిన జిఎస్‌టి అమలు ముఖ్య అంశాలనే ప్రధానంగా తెలిపారు. బెంగళూరుకు చెందిన శ్రీమఠం ఆడిటర్ సిఎ మోహన్ రావు సవరించిన రేట్లలోని వైవిధ్యాల అమలుకు అవసరమైన దశలను వివరించారు. బళ్లారిలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠం బ్రాంచికి చెందిన ఆడిటర్ బికె.అనిల్ కుమార్ జిఎస్‌టి చట్టం ప్రాముఖ్యతను, సంబంధిత నియమనిబంధనలు వివరించారు. శ్రీమఠం శ్రీగురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం, శ్రీపరిమళ పాఠశాల ఎఒ గౌతమాచార్య, ఆనంద తీర్థాచార్య, సుధీంద్రాచార్య, ఎం.సుధీంద్ర రావు, హవనూర్ విజేంద్ర, రాజా అప్రమేయాచార్య, కృష్ణ కౌశిక్ పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తెలిపారు. శనివారం ఆదోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌లో తనిఖీలు చేపట్టారు. కమిషనర్ పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం ఆహార పట్టికను అమలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

అధికారుల పనితీరుతో మంచి పేరు

- మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - చిప్పగిరి

అధికారులు విధుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ఆ ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు తెలిపారు. శనివారం ఏరూరు గ్రామంలో 'సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్'ను తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇజాజ్ అహ్మద్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. ప్రజల ఇంటి దగ్గరికెళ్లి సమస్యలను అధికారులు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారం చూపిస్తే అధికారులతో పాటు ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుందని తెలిపారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వంలో పరిష్కరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. మాజీ ఎంపిటిసి నరసింహులు, టిడిపి నాయకులు మిరపకాయల చంద్ర, రెవెన్యూ కార్యదర్శి మల్లికార్జున, ఆపరేటర్ రవి పాల్గొన్నారు.



25న 'చలో గుంటూరు' : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యారంగ సమస్యల పరిష్కార పోరాట సభ చలో గుంటూరుకు ఉపాధ్యాయులు తరలి రావాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగమణి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సుధాకర్ కోరారు. శనివారం మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 25న గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం 'సాల్ట్ పథకం' వల్ల ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, ఈ పథకాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆడిట్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాగరాజు, లింగమూర్తి, అల్లాబకాష్, రామాంజనేయులు, కృష్ణ, నారాయణ, ప్రసాద్, తిక్కయ్య, పీడీ రామన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గోడపత్రికలను విడుదల చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు, మండల సహాధ్యక్షులు అక్బర్, జిల్లా కౌన్సిలర్ అబ్దుల్ సలీం, సీనియర్ నాయకులు తాజుద్దీన్, చిన్న ఎల్లప్ప, రాముడు, రంగస్వామి, పుష్పరాజు పాల్గొన్నారు. **నందవరం**, కనకవీడు, ముగతి ఉన్నత పాఠశాలల్లో గోడపత్రికలను విడుదల చేశారు. యుటిఎఫ్ నాయకులు ఎస్.దావీదు, జె.ఎల్లప్ప, దేవపాల్, మండల అధ్యక్షులు ఆర్.వెంకట్రాముడు, ఆర్థిక కార్యదర్శి నరసింహులు, నాయకులు ఆంజనేయులు, రవికుమార్, ప్రసాద్, భాగ్యరాజు, పరమేష్, నరసన్న, విజయ్ కుమార్, దేవేంద్రబాబు, నాగరాజు, పద్మావతమ్మ, ఉమాదేవి, జి.నారాయణ, రంగన్న, మహేష్, దొరబాబు పాల్గొన్నారు. **ఆదోని** మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో గోడపత్రికను విడుదల చేశారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఫయాజుద్దీన్, నూర్ బాషా, ఫయాజ్, సునీల్ రాజ్ కుమార్, మల్లికార్జున, జగన్మోహన్, నగేష్, సాధిక్, బాలచంద్రుడు, సుశీలమ్మ, సులోచనమ్మ, ఇందిరా ప్రియాంక, సుజాత, రాజేశ్వరి, రోజ్ మేరీ ఉన్నారు.



ఎమ్మిగనూరులో విడుదల చేస్తున్న నాయకులు



గోనెగండ్లలో...



నందవరంలో...



సిఎంను కలిసిన ఎమ్మెల్సీ బీటీ

ప్రజాశక్తి - ఆదోని

ఎపి శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ బీటీ.నాయుడును నియమించడంతో శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ బీటీ మాట్లాడుతూ... శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడంతో సభ్యుల గౌరవాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన విధానాలను అనుసరిస్తానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆదోని అభివృద్ధి గురించి చంద్రబాబుకు వివరించామని, సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఎస్‌ఐలను సస్పెండ్ చేయాలి

- ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు అడ్డాకుల తిమ్మప్ప

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆదోని మెడికల్ కళాశాలను ప్రయివేట్‌కు అప్పగించవద్దని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో విద్యార్థులపై దాడి చేసిన ఎస్‌ఐలు డాక్టర్ నాయక్, రామాంజనేయులును సస్పెండ్ చేయాలని ఐలు (ఆలిండియా లాయర్స్ యూనియన్) రాష్ట్ర కమిటీ సభ్యులు, సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప కోరారు. శనివారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు, నాయకులపై పోలీసులు అకారణంగా దుర్భాషలాడుతూ పోలీసు జులుం ప్రదర్శించి, లాఠీచార్జీ చేసి, విద్యార్థులపై క్రిమినల్ కేసులు పెట్టిన ఆదోని పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తేయకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెగిన కాలువ కట్ట - నీరు వృథా

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని కోల్మన్‌పేట గ్రామంలో ఉన్న 7 ఎల్ కాలువ పక్కనున్న కట్ట తెగిపోవడంతో నీరు వృథాగా పోతోంది. గ్రామంలోని ఉప్పరి రోగయ్య పొలం వద్ద కింద, బ్రిడ్జి దగ్గర కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో చెత్తాచెదారం గడ్డితో నిండి ఉండడంతో తెగిపోయిందని చుట్టుపక్కల రైతులు తెలిపారు. ఇంతవరకు ఎల్ఎల్‌సి అధికారులు కన్నెత్తి కూడా చూడ లేదని, నెలరోజులవుతున్నా కనీసం బాగు చేయించాలన్న ఆలోచన సైతం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతేడాది కాలువలో ఉన్న మురుగును, కాలువ చుట్టుపక్కల ఉన్న కంప చెట్లను, పిచ్చి మొక్కలను తీసి శుభ్రం చేయాలి. ఇంతవరకు మండలంలో ఉన్న కాలువల్లో ఏ ఒక్కరోజు కూడా పూర్తిస్థాయిలో పనులు చేయించలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతేడాది నిధులు వస్తున్నాయా.. వచ్చిన నిధులు ఎవరి జేబుల్లో వెళ్తున్నాయోనని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఎల్‌సి అధికారులు, నాయకులు స్పందించి కాలువకు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.



ఎల్ఎల్‌సి నుంచి వృథాగా పోతున్న నీరు

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

- ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- సిఐ విజయభాస్కర్

ప్రజాశక్తి - గోనెగండ్ల

మోటారు సైకిళ్ల దొంగను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.5 లక్షల విలువ చేసే నాలుగు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గోనెగండ్ల సిఐ విజయభాస్కర్ తెలిపారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో వివరాల వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... గతేడాది సెప్టెంబర్ 26న చంద్రశేఖర్, ఈఏడాది జూన్ 6న గొల్ల మధు శేఖర్ గోనెగండ్లలోని చింతల ముని నల్లారెడ్డి స్వామి గుడి వద్దకు తమ మోటారు సైకిళ్లపై వచ్చి గుడి ముందు ఆపారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మోటారు సైకిళ్లను దొంగిలించారని ఫిర్యాదు చేశారని, కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. విచారణ చేపట్టి కేసు దర్యాప్తులో భాగంగా శనివారం గోనెగండ్ల ఊరి బయట గాజులదిన్నె క్రాస్ వద్ద సిబెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన యువకుడు ఉప్పరి వీరేష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి నాలుగు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాల దొంగను అరెస్టు చేయడంలో కృషి చేసిన గోనెగండ్ల సిఐ విజయ భాస్కర్‌ను, హెడ్ కానిస్టేబుళ్లు యు.దేవరాజు, ఎన్‌టి.కుమార్, కానిస్టేబుళ్లు కె.కార్తీక్, ఎన్.మద్దిలేటి, కృష్ణ నాయక్, మహేంద్రను డీఎస్పీ ఎన్.భార్గవి అభినందించారు.



స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లను చూపుతున్న సిఐ

పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

- మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి కోరారు. 'స్వచ్ఛతాహి సేవా'లో భాగంగా మున్సిపల్ కమిషనర్ కృష్ణ, హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి ప్లకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప హాజరయ్యారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, నాయకులు శ్రీనివాస్ ఆచారి, రేణు వర్మ, వెంకటేష్, జయరాం, కౌన్సిలర్ సురేష్ ఉన్నారు. **చిప్పగిరి**లో పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర' నిర్వహించారు. ర్యాలీ చేపట్టి, ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం హౌసింగ్ కార్యాలయం దగ్గర సర్పంచి గోవిందరాజులు, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ మొక్కలు నాటారు. తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, ఎంపిడిఒ అల్లాబకాష్, ఎంఇఒ సావిత్రమ్మ, రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప, ఆస్పిరేషనల్ అధికారి నరసింహులు పాల్గొన్నారు. **ఆస్పరి**లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, బస్టాండ్‌లో ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ ఎంపిడిఒ విజయ భాను, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, ఎఒ స్వర్ణ లత, ఏపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి విజయ రాజు, విఆర్‌ఒ సుధాకర్ పాల్గొన్నారు. **కౌతాళం** జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనతో ప్రతిజ్ఞ చేయించి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రత్యేకాధికారి బాలకృష్ణ, సర్పంచి పాల్ దినకరన్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, కురువ వీరేష్, తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, గవర్నమెంట్ డాక్టర్ కిరణ్, మండల అధికారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి జి.ప్రకాశం, కూటమి నాయకులు చౌదరి బసవ, రాజానంద పాల్గొన్నారు. **నందవరం** మండలం కనకవీడు గ్రామంలో అధికారులు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి, విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ సందీప్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బాలకృష్ణ, ఎంఇఒ రఘునాథ్, ఏపీవో శ్రీనివాసులు, ఎపిఎం రాఘవేంద్ర, ఎఒ కృష్ణమూర్తి, టిడిపి గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, పంచాయతీ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. **దేవనకొండ** ఎంపిడిఒ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపిడిఒ జ్యోతి, ఎంఇఒ తిమ్మారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ గోపాల్, ఏపీవో రాజు నాయక్, ఆర్ఐ విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి రఫిక్ పాల్గొన్నారు. **మంత్రాలయం** సెంట్రల్ వాటర్ కమిషన్ సబ్ ఇంజినీర్ బి.నాగార్జున ఆధ్వర్యంలో తుంగభద్ర నదీతీరాన్ని సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. నదీ తీరంలోని వ్యర్థాలను తొలగించి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపు యార్డుకు తరలించారు. సిడబ్ల్యుసి అధికారి జూనియర్ ఇంజినీర్ సి.మధు కల్యాణ్, షేక్షావలీ, లియాఖత్ పాల్గొన్నారు.



ఆదోనిలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు



కౌతాళంలో...



నందవరంలో...

'రచ్చుమర్రి'లో మట్కా బీటర్ల అరెస్టు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం రచ్చుమర్రి గ్రామ సమీపంలో జమ్మి మరుసు వద్ద మట్కా రాస్తున్న పింజరి నవాబ్, బోయ మజ్జిగ ఈరన్న, బోయ నర్సి రెడ్డిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.38,450 నగదు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం కట్టడికి చర్యలు

- ఎక్సైజ్ సిఐ సైదుల్

ప్రజాశక్తి - ఆదోని

కర్ణాటక మద్యం కట్టడికి చర్యలు చేపట్టామని ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన కర్ణాటక మద్యం, బైక్‌ను శనివారం మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కౌతాళం మండలం కుంభాలనూరు వంక వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గ్రామానికి చెందిన మబ్బు నరసింహను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ద్విచక్ర వాహనం, 2 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇదే కేసులో మరో వ్యక్తి ముత్తన్నపై కేసు నమోదు చేశామన్నారు.




మద్యం, ద్విచక్ర వాహనం చూపుతున్న పోలీసులు

ప్రశాంత వాతావరణంలో బన్నీ ఉత్సవాలు చేపట్టాలి

- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - హొళగుంద

మండలంలోని దేవరగట్టు గ్రామంలో బన్నీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. బన్నీ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం దేవరగట్టులో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలు ఎంతోమంది భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనే సాంప్రదాయ కార్యక్రమమని తెలిపారు. గతంలో ఈ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున గాయాలయినా ఎలాంటి ప్రాణ నష్టమూ జరగలేదన్నారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ గాయాల సంఖ్య తగ్గేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు, ప్రజలకు భద్రత సూచనలు, శాంతియుత వాతావరణంలో పాల్గొనడంపై అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య సదుపాయాలు, తాత్కాలిక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లు సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు బందోబస్తు, భక్తుల రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి పూట భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలు మోహరించాలని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు ముందడుగు వేసి భద్రత చర్యలకు మద్దతు ఇవ్వాలని, అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఉత్సవం విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. అంతకముందు దేవరగట్టు గ్రామం నుంచి కొత్తపేట రోడ్డు స్థల ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపిడిఒ విజయ లలిత, గ్రామీణ నీటి సరఫరా శాఖ డిప్యూటీ ఇంజినీర్ మల్లికార్జునయ్య, విద్యుత్ ఎఇ ఓబులమ్మ, వైద్యాధికారి డాక్టర్ న్యూటన్, డాక్టర్ బిందు మాధవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

చర్మకారుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

ప్రజాశక్తి - మంత్రాలయం

చర్మకారుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంథోని తెలిపారు. శనివారం ఎపి సివిఎస్ బృందం మంత్రాలయంలో పనిచేస్తున్న చర్మకార వృత్తిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంథోని, జిల్లా మాజీ అధ్యక్షులు హెచ్.జయరాజు, మండల నాయకులు వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి జి.అంజి, ఉపాధ్యక్షులు సురేష్ మాట్లాడారు. చర్మకారుల పింఛను ఆన్‌లైన్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. వృత్తిదారులందరికీ ఉచితంగా ఇస్తామన్న వృత్తి పరికరాల హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. గ్రామస్థాయి సంఘ నిర్మాణం చేపట్టి సమస్యలు పరిష్కారమయ్యే దాకా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- టిడిపి మండల అధ్యక్షులు శివప్ప

ప్రజాశక్తి - ఆదోని

క్షేత్రస్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి మండల అధ్యక్షులు కురువ శివప్ప తెలిపారు. శనివారం ఆదోనిలో మీనాక్షి నాయుడు నివాసం వద్ద పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా శ్రద్ధ తీసుకుంటామన్నారు. పార్టీ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా చూస్తామన్నారు. ఇదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ ఎంపిపి పంపాపతి, బసాపురం రామస్వామి ఉన్నారు.

ఓటరు జాబితా పకడ్బందీగా చేపట్టాలి

- కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి

ప్రజాశక్తి - ఆదోని

తప్పుల్లేకుండా వార్డుల వారీగా ఓటరు జాబితాను రూపొందించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్ అహ్మద్, సందీప్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, నాగరాజ్, మాజీ కౌన్సిలర్ రామ లింగేశ్వర్ యాదవ్ కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఓటరు జాబితాలో తప్పులు, తప్పుడు ప్రచురణ, ఓటర్లకు వారి నివాస ప్రాంతానికి దూరంగా పోలింగ్ బూత్‌లు కేటాయించడం, తద్వారా ఎన్నికల ప్రక్రియలో ఓటర్లలో గందరగోళం వంటి సమస్యలు ఎదురయ్యాయని, సరి చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఎర్రకోట పరామర్శ

ప్రజాశక్తి - నందవరం

వైసిపి నాయకులు సురేష్ గౌడ్ కుటుంబాన్ని ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని పులచింత వైసిపి నాయకులు సురేష్ గౌడ్ తల్లి శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకొని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. వైసిపి నాయకులు గడ్డం నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, రాము, జాన హరికృష్ణ పాల్గొన్నారు.



సురేష్ గౌడ్‌ను పరామర్శిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

విద్యుత్ తీగలను తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని శివన్న నగర్, నాగప్పలకట్ట వీధిలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని సిపిఎం నాయకులు కోరారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే చేపట్టారు. సిపిఎం పట్టణ నాయకులు బి.రాముడు, కె.కృష్ణ, కె.లక్ష్మన్న మాట్లాడుతూ... శివన్న నగర్‌లో పేద చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. నాగప్పలకట్ట ప్రాంతంలో ఎల్లమ్మ గుడి పక్కన విద్యుత్ తీగలు ప్రమాదం అంచున ఉన్నాయని, విద్యుదాఘాతం సంభవిస్తోందని స్థానికులు వారి దృష్టికి తెచ్చారు. విద్యుత్ లైన్‌మేన్ చొరవ తీసుకొని తీగలను సరి చేయాలని కోరారు. చేనేత కార్మికులు వెంకటేశులు, శీను పాల్గొన్నారు.



తీగలను చూపుతున్న నాయకులు

పెద్దమరివీడులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పెద్దమరివీడు గ్రామంలో పెద్ద మరివీడు యూత్ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ విజయభాస్కర్, ఆస్పరి సిఐ గంగాధర్ హాజరయ్యారు. 32 మంది రక్తదానం చేయగా ఆస్పరి సిఐ గంగాధర్ కూడా రక్తదానం చేసి యువకులకు ప్రేరణగా నిలిచారు. అధికారులు మాట్లాడుతూ... గ్రామంలో యువత రక్తదానం లాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన, పంచాయతీ కార్యదర్శి వీరేష్, ఉప సర్పంచి నరసన్న ఆచారి, జై భీమ్ నాయకులు కదిరికోట ఆదెన్న, స్వచ్ఛంద సంస్థ సభ్యులు లింగయ్య, మల్లికార్జున, విజయ్, నాగరాజు, నరసింహులు, రాజేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ రాజేశ్వరి

దళారులను నమ్మి మోసపోవద్దు

- దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్

ప్రజాశక్తి - నందవరం



ప్రయివేట్ ఆస్పత్రుల యజమాన్యం ఇచ్చే కమీషన్లకు ఆశపడే దళారులను నమ్మి మోసపోవద్దని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. కొన్ని ప్రయివేట్ ఆస్పత్రుల యాజమాన్యం పేదలకు ఉచిత వైద్యం చేస్తామని వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, అలాగే కొంతమంది ప్రయివేట్ ఆస్పత్రులకు దళారులుగా ఉంటూ నాయకులమని చెప్పుకుంటూ యజమాన్యం ఇచ్చే కమీషన్లకు ఆశపడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. హార్ట్ ప్రాబ్లం లేకపోయినా ఉందని చెప్పి త్వరగా ఆపరేషన్ చేయించుకోవాలని.. లేకపోతే చాలా ప్రమాదమని ప్రజలను భయపెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తరపున ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని చెప్పి రెఫర్ చేస్తుంటారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వారిని గుడ్డిగా నమ్మకుండా వైద్యుల దగ్గరకెళ్లి మళ్లీ ఒకసారి అన్ని పరీక్షలూ చేయించుకుని సమస్య ఉందని నిర్ధారణ అయితేనే ఆపరేషన్లు చేయించుకోవాలని సూచించారు. కొంతమంది రూ.10 వేలు, రూ.20 వేలకు ఆశపడి ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో ఈసీజీ వంటి గుండెకు సంబంధించిన పరీక్షలు చేసుకున్నప్పుడు కొంతవరకు సమస్యలున్నట్లు చూపిస్తుందని, అది అత్యవసరం కావొచ్చు.. కాకపోవచ్చు.. ఒకసారి నమ్మకమయిన వైద్యుని దగ్గరకెళ్లి నిర్ధారణ చేసుకోవడం మంచిదని చెప్పారు. అన్ని ప్రయివేట్ ఆస్పత్రులూ ఇలాగే ఉండవని, కొంతమంది స్థానికుల ప్రోద్బలంతో ఇలాంటి వ్యాపారాలకు పాల్పడుతుంటారని తెలిపారు. ఎమ్మిగనూరులో ఇలా ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారాలు చేసే వారి గురించి కొంత సమాచారం తెలిసిందని, పూర్తి వివరాలు, ఆధారాలు సేకరించిన తర్వాత వారికి కఠిన శిక్ష విధించే వరకు ప్రజల తరపున పోరాడతామని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : టిడిపి

ప్రజాశక్తి- దేవనకొండ



మాట్లాడుతున్న విజయభాస్కర్ గౌడ్

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉల్లి హెక్టారుకు రూ.50 వేల నష్టపరిహారం ప్రకటించి రైతులకు న్యాయం చేశారని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.100 కోట్ల మేర భారం పడనుందన్నారు. టిడిపి మండల నాయకులు గిడ్డయ్య గౌడ్, రాజగోపాల్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, కాకర్ల శాంతకుమార్, పొట్లపాడు వెంకటేష్, రంగస్వామి పాల్గొన్నారు.